

పోలీసుల ప్రతిభకు ప్రశంసాపత్రాలు





ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు నియోజకవర్గంలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో విధులు నిర్వహిస్తు ప్రతి కనబరచిన ఐడీ పార్టీ పోలీసులను ఎస్పి మణికంఠ చందోలు ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం చిత్తూరు వారికి మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఐదు మంది ఐడి పార్టీ పోలీసులు చిన్ని, ప్రకాష్ నాయుడు, అల్లావుద్దీన్, శ్రీనివాసులు నాయుడు, మనోహర్‌లకు ఈ గౌరవం దక్కింది. విధుల్లో అంకిత భావంతో మెలిగి కేసులు ఛేదించడంలో ప్రతిభ కనబరచినట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. కాగా సోమవారం వారికి ఎస్పి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నట్లు పోలీసులు తెలిపారు.

అనుకోని ప్రమాదాలపై ముందస్తు అప్రమత్తత అవసరం: కలెక్టర్



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: పరిశ్రమల్లో భద్రత ప్రమాణాల నిర్వహణకు యాజమాన్యాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశ్రమల యాజమాన్యాలకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో పరిశ్రమల యజమాన్యులతో కలెక్టర్, ఎస్‌పి మణికంఠ చందోలుతో కలిసి సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పారిశ్రామిక రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. అదే తరహాలో పరిశ్రమలు కూడా భద్రతా ప్రమాణాల విషయంలో అధిక ప్రాధాన్యతను ఇచ్చి సిబ్బంది భద్రతకు చర్యలు చేపట్టాలన్నారు. పరిశ్రమలు వారి టర్నోవర్, లాభాలు తదితర అంశాలతో పాటు భద్రతలో అనుకోని సందర్భాలలో దురదృష్టవశాత్తు అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనేందుకు కూడా అవసరమైన చర్యలు చేపట్టేందుకు ముందుండాలన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి రెండు మాసాలకు ఒకసారి ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహించడం ఫైర్ సేఫ్టీని పరిశీలించడం అంశాలపై చర్యలు చేపట్టాలన్నారు. పరిశ్రమల యజమానులు సేఫ్టీ ఆడిట్ విధిగా నిర్వహించి అందుకు సంబంధించిన వివరాలను పరిశ్రమలలో ప్రదర్శించాలన్నారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పక్కాగా ఉండేలా సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టాలన్నారు. ఈ విషయంలో ఫైర్, ఇండస్ట్రీస్ పరిశ్రమల శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్మికుల భద్రతకు సంబంధించి వారి విధులను అనుసరించి తగు శిక్షణను కల్పించాలన్నారు. డైరెక్టరేట్ ఆఫ్ ఫ్యాక్టరీల వారి మార్గదర్శకాలను ప్రతి పరిశ్రమ తప్పక పాటించాలన్నారు. ఎస్‌పి మాట్లాడుతూ పరిశ్రమలలో ప్రధానంగా ప్రమాదాల నివారణ చర్యలపై యాజమాన్యం ముందస్తు చర్యలు చేపట్టాలని ఇందుకు సంబంధించి విపత్కర పరిస్థితి ఎదుర్కొనేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధంగా చేసేందుకు ఇందుకు సంబంధించిన అవసరమైన ఎక్విప్మెంట్, మేనేజ్మెంట్ సిస్టం, సెక్యూరిటీ ప్లాన్ తదితర అంశాలను సంబంధిత అధికారుల సమన్వయంతో సిద్ధం చేసుకుని ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా పరిశ్రమల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల మేరకు భద్రత ఏర్పాట్లపై చర్యలు చేపడతామని తెలిపారు. సమావేశంలో ఏఎస్‌పి నాగేశ్వరరావు, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణారెడ్డి, జిఎండిఐసి చంద్రశేఖర్, జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఓంకార్ ఇతర శాఖల అధికారులు, పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు విచ్చేయండి

- కలెక్టర్‌ను ఆహ్వానించిన పూతలపట్టు ఎమ్మెల్యే



ఆహ్వాన పత్రికను అందిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

ప్రజాశక్తి-ఐరాల: కాణిపాక వినాయక స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఆహ్వానించారు. సోమవారం కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి కలెక్టర్‌కు ఆహ్వాన పత్రికను అందించారు. కాణిపాక ఆలయ అర్చకులు కలెక్టర్‌కు వేద ఆశీర్వచనాలు పలికి తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో దేవస్థానం మాజీ ఛైర్మన్ మణినాయుడు, ఈవో గురుప్రసాద్, సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కుప్పం టౌన్: పట్టణ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్టు పురపాలక సంఘం కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సూచన మేరకు కుప్పం ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ఫిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. అదేవిధంగా 4వ తేదీ నుంచి వార్డుల వారీగా ఈ కార్యక్రమాన్ని చేపడతామన్నారు. అక్టోబరు 8వ తేదీ వరకూ ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.


10 నుంచి 'పొలం పిలుస్తోంది'



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన జ్ఞానం, సమాచారం అందించడం ద్వారా రైతు సామర్థ్యాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా ప్రభుత్వం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఈ నెల 10వ తేదీ నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జేసి జి.విద్యాధరితో కలసి పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని ప్రతి మంగళ, బుధవారాల్లో అనుబంధ శాఖల అధికారులు, వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య విశ్వవిద్యాలయాలు శాస్త్రవేత్తలతో కలిసి ప్రజా ప్రతినిధుల సమన్వయంతో చేపట్టడం జరుగుతుందన్నారు. రెండు గ్రామాల చొప్పున ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని కార్యక్రమ వివరాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ, పశు సంవర్ధక, మైక్రో ఇరిగేషన్ శాఖలకు చెందిన అధికారులు మురళి కృష్ణ, మధుసూదన్ రెడ్డి, శోభా రాణి, డాక్టర్ ప్రభాకర్, బాలసుబ్రహ్మణ్యం, ఎల్‌డిఎం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

మోటారు వాహనం అందజేత



మోటారు సైకిల్‌ని అందిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: గుడిపాల మండలం 189- కొత్తపల్లికి చెందిన పి.సుందర రాజ్ గత నెల 12న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ సుమిత్‌కుమార్ ను కలసి తనకు రెండు కాళ్ళు లేవని తనకు వాహనాన్ని మంజూరు చేయమని కోరారు. మానవత్వంతో స్పందించిన కలెక్టర్ రూ.1.38లక్షల విలువ చేసే మోటారు వాహనాన్ని సోమవారం కలెక్టరేట్‌లో పి.సుందర రాజ్‌కు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా పెద్ద మనసుతో విభిన్న ప్రతిభావంతుడైన తన బాధను అర్థం చేసుకుని వాహనాన్ని అందజేసిన కలెక్టర్‌కు పి.సుందర రాజ్ కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలి: కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలకు పరిష్కారం చూపాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జెసీ విద్యాధరి, డీఆర్‌వో పుల్లయ్య, డ్వామా పీడీ రాజశేఖర్‌తో కలిసి ప్రజాల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. వాటి పరిష్కారానికి అక్కడికక్కడే సంబంధిత అధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో మొత్తం 209అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా నగర పాలక కార్యాలయంలో కమిషనర్ డాక్టర్ అరుణ ప్రజల వద్ద నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డాక్టర్ అనిల్ కుమార్ నాయక్, ఎంఈ గోమతి, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



ముద్దనపల్లె వద్ద అనధికారిక క్వారీలు

అనధికారిక క్వారీలపై పంజా

- వైసిపి 'పెద్దాయనకు' ముడుపులు
- గనుల శాఖ మాజీ ఎండీ వెంకటరెడ్డి పరారి
- కుప్పం నియోజకవర్గంలో సిఎం ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - కుప్పం

కుప్పం నియోజకవర్గంలో అనధికారిక క్వారీల తవ్వకందార్ల అంతు తేలుస్తానని వైసిపి హయాంలో సిఎం చంద్రబాబునాయుడు శ్రేణులకు భరోసా ఇచ్చారు.. చెప్పినట్లే అధికారంలోకి వచ్చిన వెంటనే అనధికారిక క్వారీల తవ్వకాలపై ప్రత్యేక దృష్టి పెట్టి విచారణ జరుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే గనుల శాఖ మాజీ ఎండి వెంకటరెడ్డి పరారీలో ఉన్నట్లు సమాచారం. వైసిపి మాజీ మంత్రి అక్రమ తవ్వకందార్ల వద్ద ప్రతి ఏటా 50వేల నుంచి లక్ష వరకూ ముడుపులు తీసుకున్నట్లు తెలుస్తోంది. కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురం మండలం ముద్దనపల్లె రెవెన్యూ పరిధిలో, సి. బండపల్లి పరిధిలో అక్రమంగా నిర్వహించిన క్వారీల విషయంలో అధికారులపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారని సమాచారం.

ముద్దనపల్లె రెవెన్యూలోని సర్వేనెంబర్ 144లో సుమారు 660 ఎకరాల విస్తీర్ణంలోని అడవిలో అక్రమంగా విలువైన గ్రానైట్ నిక్షేపాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో గత వైసీపీ ప్రభుత్వంలో సుమారు 30 మంది అక్రమంగా క్వారీలు నిర్వహించారని అధికారుల విచారణలో వెలుగు చూసింది. చిత్తూరు జిల్లాకు చెందిన వైసీపీకి చెందిన ఓ మాజీ మంత్రి అనుచరులు అక్రమంగా లక్షల లక్షల రూపాయలు వసూలు చేసి అక్రమంగా క్వారీలు నిర్వహించుకోవడానికి అనుమతులు ఇచ్చారని ఆరోపణలు ఉన్నాయి.

అక్రమ క్వారీలు నిర్వహిస్తున్న వారు ప్రతి సంవత్సరం రూ. 50 వేల నుండి లక్ష రూపాయల వరకు ఆ వైసీపీ పెద్దాయనకు ముడుపులు చెల్లించుకున్నారని, ఇంత అక్రమ వ్యవహారాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా సైలెంట్ గా ఉండిపోయారని కుప్పం నియోజక వర్గం ప్రజలు చంద్రబాబు నాయుడుకు సమాచారం ఇచ్చారు. ఈ వ్యవహారం గురించి అప్పట్లో చంద్రబాబు నాయుడుకు తెలిసినా వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో ఆ అక్రమ క్వారీలను అడ్డుకోలేక పోయారని తెలిసింది.

ఆంధ్రప్రదేశ్ లో ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం, సీఎంగా చంద్రబాబు నాయుడు ఉండటంతో కుప్పం నియోజకవర్గంలోని అటవీ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ గనుల వ్యవహారంపై దృష్టి సారించారు. అటవి ప్రాంతంలో వందల ఎకరాల అక్రమంగా క్వారీలు నిర్వహించినా అప్పటి ఆంధ్రప్రదేశ్ గనుల శాఖ మాజీ ఎండి వెంకట్ రెడ్డి ఆ అక్రమ క్వారీలు నిర్వహించిన అందరికీ క్లీన్ చిట్ ఇచ్చేశారని వెలుగు చూసింది. కుప్పం నియోజకవర్గానికి చెందిన ఓ వైసీపీ నాయకుడు మదనపల్లెలో కూడా అక్రమంగా క్వారీ నిర్వహిస్తున్నారని వెలుగు చూసింది. పలమనేరు నియోజకవర్గంలోని ఓ వైసీపీ నాయకుడు కూడా చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అక్రమంగా క్వారీలు నిర్వహిస్తున్నారని వెలుగు చూసింది. సొంత జిల్లాలోనే అక్రమంగా నిర్వహిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో సీఎం చంద్రబాబు నాయుడు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిసింది.

ఆంధ్రప్రదేశ్‌లో వరదల్లో దెబ్బతిన్న ప్రాంతాల గురించి, వరదబాధితుల గురించి వివరాలు సేకరిస్తున్న సీఎం చంద్రబాబు ఇదే సమయంలో కుప్పం నియోజక వర్గంతో పాటు చిత్తూరు జిల్లాలో అక్రమంగా నిర్వహించిన క్వారీల విషయంలోనూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో సంబంధిత అధికారులు హడలిపోయారని తెలిసింది. ఆంధ్రప్రదేశ్ గనుల శాఖ మాజీ ఎండీ వెంకటరెడ్డి పరారిలో ఉండటంతో ఆయన చిక్కితేనే కుప్పం వ్యవహారంలో కూడా ఓ క్లారిటీ వస్తుందని సంబంధిత అధికారులు అంటున్నారు.

'పిఎం విశ్వకర్మ యోజన'ను సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం విశ్వకర్మ యోజన పథకంను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. సోమవారం నగరంలోని ఇరువారం పీహెచ్ కాలనీ న్యాక్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పీఎం విశ్వకర్మ యోజన కింద తాపీ మేస్త్రీ, కార్పెంటర్ పనులకు సంబంధించి ప్రారంభించిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్‌తో కలసి ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకంలో 18రకాలైన చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించేందుకు ఈ కార్యక్రమాన్ని 2023 సెప్టెంబర్ 17న కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఎంపికై ప్రాథమిక శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు మొదటి విడతలో ఋణ సౌకర్యం అందించడం జరుగుతుందని వివరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి రూ.15 వేలు విలువగల టూల్ కిట్, స్టైఫండ్, రూ.లక్ష ఋణ సౌకర్యంతో పాటు అధునాతన పనిముట్లు అందించి గుర్తింపు కార్డులు జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవారిని లక్షాధికారులు చేయడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ పథకం కింద రుణాలను పొంది వారి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకొని ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, మేయర్‌లు దొరబాబు, కఠారి హేమలత, డిఆర్డిఏ పిడి తులసి, జిఎం డిఐసి చంద్రశేఖర్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గుణశేఖర్, ఎల్‌డిఎం హరీష్ పాల్గొన్నారు.

తిరుమల లడ్డూ పై ఆంక్షలు ఎత్తేయాలి

ప్రజాశక్తి-తిరుపతి టౌన్ : తిరుమల లడ్డూలపై ఆంక్షలు ఎత్తివేయాలని టిటిడి ఉద్యోగ కార్మిక సంఘాల గౌరవాధ్యక్షులు కందారపు మురళి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. టీటీడీ ఈఓ శ్యామలరావు, అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరిలు తిరుమల లడ్డూపై ఆంక్షలు విధిస్తూ చేసిన ప్రకటన అర్థం లేనిదని, తక్షణం ఈ ఆంక్షలను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. తిరుమల ఆలయానికి భక్తుల తాకిడి విపరీతంగా పెరిగిందని, కరోనా తర్వాత లక్షల సంఖ్యలో భక్తులు పోటెత్తుతున్నారని, అనేకమంది దర్శనం కాకుండానే అఖిలాండం వద్ద మొక్కు తీర్చుకొని వెనక్కు వెళుతూ, లడ్డు ప్రసాదాన్ని తమ వెంట తీసుకుని వెళ్లి బంధువులకు, స్నేహితులకు పంచి పెడుతున్నారన్నారు. పెద్ద సంఖ్యలో లడ్డూల కొనుగోలును నియంత్రించడానికి విధివిధానాలు రూపొందించాలి మినహా ఆధార్ కార్డుకు రెండు లడ్డులే అని పరిమితి విధించడం సమంజసం కాదని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. సాధారణ ప్రజానీకానికి లడ్డూల్ని దూరం చేయడం అంటే బ్లాక్ మార్కెటింగ్ ను ప్రోత్సహించడమేనని ఆయన ఆ ప్రకటన విమర్శించారు.

క్వారీ పనులు అడ్డగింత

- ఇండ్లు బీటలువారుతున్నాయని గ్రామస్తుల ఆందోళన
- కలెక్టరేట్‌లో ఫిర్యాదు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని టి గడ్డూరు సమీపంలో నడుపుతున్న క్వారీని గ్రామస్తులు అడ్డుకున్నారు. క్వారీలో పేలుళ్ల కారణంగా ఇండ్లు బీటలువారుతున్నాయని మండిపడ్డారు. తక్షణమే క్వారీ పనులు నిలిపివేయాలని సోమవారం క్వారీ వద్దకు వెళ్లి ఆందోళన చేపట్టారు. క్వారీ పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో కొంతమంది బండ కొట్టుకుంటూ జీవనం సాగించేవారని, అయితే వారిని పంపిచేసి అదే గ్రామానికి చెందిన వెంకటేష్‌రెడ్డి క్వారీ అనుమతులు తెచ్చుకొని నడిపిస్తున్నట్లు చెప్పారు. అయితే గ్రామస్తుల మద్దతు, ఇక్కడి ఇబ్బందులు పట్టించుకోకుండా అధికారులు ఎలా అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు. ఇటీవల భారీ పేలుడు శబ్ధంతో లేగదూడలు మృత్యువాత పడ్డాయని, ఇండ్లకు బీటలువారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి క్వారీని నిలిపివేయించాలని డిమాండ్ చేశారు. మరికొందరు గ్రామస్తులు కలెక్టర్‌లో చేపట్టే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వెళ్లి కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. స్పందించిన కలెక్టర్ అధికారులను పరిశీలనకు పంపి తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.



క్వారీ పనులను అడ్డుకున్న గ్రామస్తులు

ఎల్ఐసి వార్షికోత్సవ సంబరాలు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణంలోని ఎల్ఐసి శాటిలైట్ ఆఫీస్ నందు 68వ వార్షికోత్సవ సంబరాలు సోమవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రవికుమార్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సంబరాలను ప్రారంభించారు. అనంతరం 68 వ వార్షికోత్సవ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో శాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ ఎస్.వి. అజయ్ బాబు, సూళ్లూరుపేట తాసిల్దార్ ఎస్. నరసింహారావు, లియాఫీ ప్రెసిడెంట్ పి.రాజారెడ్డి, సెక్రటరీ వి. విశ్వనాథ్, ట్రెజరర్ అయిత శ్రీరామ్ కుమార్, డెవలప్మెంట్ ఆఫీసర్ శివయ్య పాల్గొన్నారు.

గిరిజన కాలనీ శ్మశానానికి దారి ఏర్పాటు చేయాలి: సిఐటియు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం శ్రీధరమల్లి గ్రామంలో ఉన్న కుమ్మరి కండ్రిగ గిరిజన కాలనీలో స్మశానానికి వెళ్లడానికి దారిని ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. నాయకులతో కలిసి సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ అధికారికి కుమ్మరి కండ్రిగ గిరిజన కాలనీ వాసులు వినతి పత్రాన్ని సోమవారం సమర్పించారు. గిరిజన కాలనీలో కనీస సౌకర్యాలు లేక గిరిజనులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, గిరిజన కాలనీ నుండి శ్రీధన మల్లికి రావడానికి మట్టి రోడ్డులో గుంతలు ఏర్పడి వాహనాలు రావడానికి అవస్థలు పడుతున్నామని, అత్యవసర పరిస్థితుల్లో 108 వంటి వాహనాలు వచ్చే పరిస్థితి లేదని, పిల్లలు స్కూల్ కి వెళ్లలేకపోతున్నారని వాపోయారు. స్మశానానికి వెళ్లడానికి దారి లేక పంట పొలాల్లో నుంచి వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటియు మండల కార్యదర్శి కే.లక్ష్మయ్య పాల్గొన్నారు.

పరిహారం కాదు ఎక్స్ గ్రేషియా కావాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి జియో పరిశ్రమ స్థాపనకు భూములు కోల్పోయిన రైతులకు పరిహారం కాకుండా ఎక్స్ గ్రేషియా కావాలని ఏర్పేడు మండలం వికతమాల రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బాధిత రైతులు ఆర్డీవో రవిశంకర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. కోర్టు ఆదేశాల మేరకు పూర్తి స్థాయి పరిహారం(చెట్టు, పుట్ట, బావి, బోరుకు కూడా) అందించాలని డిమాండ్ చేశారు. కరీముల్లా, వెంకటముని, రమేష్, చలపతి, మురుగప్పన్ పాల్గొన్నారు.

6న ఖాళీ టిన్‌ల విక్రయానికి సీల్డ్ టెండర్ల ఆహ్వానం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాల్లో నెయ్యి, నూనె, జీడిపప్పు ప్యాకింగ్‌కు వినియోగించిన ఖాళి టిన్‌లు సీల్డ్ టెండర్లను టీటీడీ ఆహ్వానిస్తోంది. టెండర్ పొందిన వారు టీటీడీ వినియోగించిన ఖాళి టిన్‌లు సేకరించవచ్చు. తిరుపతిలోని హరేకష్ణ రోడ్డులో గల మార్కెటింగ్ (వేలం) కార్యాలయంలో సీల్డ్ టెండర్లు సెప్టెంబరు 6వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు అందజేయవలెను. ఇతర వివరాలకు మార్కెటింగ్ (వేలం) కార్యాలయాన్ని 0877-2264429 నంబరులో సంప్రదించగలరు.

రాజీవ్ నగర్‌లో సా..గుతున్న విచారణ




రాజీవ్‌నగర్‌లో కొనసాగుతున్న విచారణ

- లబ్ధిదారులు లేకుండానే నివేదికలు
- పారదర్శకంగా లేదన్న 'సిఐటియు'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాజీవ్ నగర్ భూ అక్రమాల సమగ్ర సర్వే, విచారణ కొనసాగుతూ ఉంది. రాజీవ్ నగర్ లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాల భాగోతాన్ని బట్టబయలు చేయడమే లక్ష్యంగా మొత్తం 54 మంది రెవెన్యూ అధికారులు 25 బందాలుగా విడిపోయి సోమవారం సర్వే, విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా రాజీవ్ నగర్ లోని వివాదాస్పద ప్రాంతాల్లోని స్థలాల్లో ప్రస్తుత పరిస్థితులు ఏంటి? ఆ స్థలాలు ఎవరి ఆధీనంలో ఉన్నాయి..? గహాలు నిర్మించుకున్నారా..? లేకుంటే ఖాళీగా ఉంచారా..? అన్న ధోరణిలోనే విచారణ అధికారులు సర్వే చేసినట్లు తెలుస్తోంది. ఆ నివేదికలను ఆర్డీవో కార్యాలయం తరలించి పూర్వపు రికార్డులతో పరిశీలించి తదుపరి తప్పొప్పులపై ఓ నిర్ధారణకు రానున్నట్లు సమాచారం. అయితే రాజీవ్ నగర్ భూ అక్రమాల సమగ్ర సర్వే, విచారణ పారదర్శకంగా జరగలేదని సిఐటియు నాయకులు విమర్శించారు. సర్వే అధికారుల కేంద్రానికి వెళ్లి విచారణ జరుగుతున్న తీరును సిఐటియు నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య ఆక్షేపించారు. లబ్ధిదారులు లేకుండానే అధికారులు విచారణ ఎలా చేస్తారని ప్రశ్నించారు. రాజీవ్ నగర్ లో నివసిస్తున్న వారిలో అత్యధికులు పేదలేననీ, పొద్దు పోయేవరకు కష్టపడితే గాని వారు ఇళ్లకు రాలేరనీ, ఇలాంటి పరిస్థితుల్లో ముందస్తు సమాచారం లేకుండా అధికారులు ఎలా విచారణ చేపడతారని నిలదీశారు. 2007 నుంచి ఇప్పటివరకు రాజీవ్ నగర్ లో జరుగుతున్న అవినీతి రెవెన్యూ అధికారులకు తెలియదా..? అవినీతిలో రెవెన్యూ అధికారుల హస్తం లేదా..? అంటూ ప్రశ్నించారు. వారి ప్రమేయం లేకుండానే రాజీవ్ నగర్ లో ఒకే ప్లాటుకు మూడేసి పట్టాలు, ఎంజాయ్ మెంట్ సర్టిఫికెట్లు, విద్యుత్ సర్వీసులు వచ్చాయా అంటూ నిలదీశారు. ముందు రాజీవ్ నగర్ కు అనుబంధంగా పనిచేసిన పూర్వపు రెవెన్యూ అధికారులపై విచారణ జరిపితే రాజీవ్ నగర్ అవినీతి చిట్టా అంతా బయటపడుతుందని సూచించారు. ఇదిలా ఉంటే రాజీవ్ నగర్ లో సుమారు 5400 ఇంటి స్థలాలపై విచారణ చేపట్టాల్సి ఉంది. అయితే సర్వే అనుకున్నంత సజావుగా సాగకపోవడంతో మంగళవారం కూడా విచారణ చేయనున్నట్లు శ్రీకాళహస్తి ఆర్డిఓ రవిశంకర్ రెడ్డి తెలిపారు.

తుడా టవర్స్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి



ప్రజాశక్తి-తిరుపతి టౌన్ : తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాయల చెరువు రోడ్డు లో నిర్మిస్తున్న తుడా టవర్స్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి, గడువులోపు పూర్తి చేయాలని తుడా ఉపాధ్యక్షురాలు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలోని రాయల్ చెరువు రోడ్ లో నిర్మిస్తున్న తుడా టవర్స్, బాబు జగ్జీవన్ రామ్ పార్కు, శ్రీనివాసపురం వద్ద గల పార్కును, సూరప్పకశం తుడా లేఔట్ ను, విమానాశ్రయం మార్గంలో సుందరీకరణ పనులను సోమవారం పరిశీలించారు. గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు 13 అంతస్థులతో తుడా టవర్స్ ను నిర్మిస్తున్నామని, అందులో రెండు అంతస్థుల్లో వాణిజ్య సముదాయాలకు, మూడు అంతస్థులు ఆఫీస్ ల వినియోగానికి, మిగిలిన అంతస్థుల్లో నివాస యోగ్యంగా నిర్మిస్తున్నామని ఇంజినీర్లు వివరించారు. సూపరింటెండెంట్ ఇంజినీర్ కష్ణారెడ్డి, ఈఈ రవీంద్ర, డి.ఈ. బాషా, ఉద్యానవన శాఖాధికారి మాలతి, ఏ.ఈ.షణ్ముగం, ఏ.పి.ఓ సూర్య నారాయణ ఉన్నారు.

షిఫ్ట్ ఆపరేటర్ల వేతనాలు పెంచాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ:

షిఫ్ట్ ఆపరేటర్ల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎస్‌పిడిసిఎల్ కార్యాలయం ఎదుట విద్యుత్ కాంట్రాక్టు వర్కర్స్ రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ప్రభుత్వం దిగిరాని పక్షంలో 5న గురువారం భారీ ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు ప్రమోషన్లు ఇచ్చినా, వేతనాలు పెంచకపోవడం దారుణమన్నారు. వాచ్‌మెన్‌లను షిఫ్ట్ ఆపరేటర్లుగా మార్చినా, వాచ్‌మెన్ వేతనాలే ఇస్తుండటం బాధాకరమన్నారు. పాత షిఫ్ట్ ఆపరేటర్లతో సమానంగా 28వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి 70 రోజులైనా కనీసం క్షేత్రస్థాయిలో సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. జగన్ బంధువు విశ్వేశ్వరకు, షిరిడి సాయి కంపెనీలకు కాంట్రాక్టులు ఇచ్చి కోట్లు దండుకున్నారని విమర్శించిన చంద్రబాబు, అదే కాంట్రాక్టర్ చేత స్మార్ట్ మీటర్లు అమర్చే పనిని చేస్తుండటం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో అదానీ డిస్కమ్, అంబానీ డిస్కం, షిరిడి సాయి డిస్కంగా మారిపోయినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదని ఎద్దేవా చేశారు. ఎస్పీడీసీఎల్ పర్మనెంట్ ఉద్యోగుల సంఘం నాయకులు శివప్రసాద్ రెడ్డి, విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు డి. కుమార్, ప్రసాద్, నూర్ భాషా, మురళి పాల్గొన్నారు.



డిస్కం వద్ద విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల రిలేదీక్ష

మా భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయండి

- కోర్టు తీర్పు వచ్చినా ఇంకెన్నాళ్లు కాలయాపన
- తహశీల్దార్ కార్యాలయం ఎదుట బాధితుల ఆందోళన
- న్యాయం చేయాలని ధర్నా


ధర్నా చేస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: తాము సాగుచేసుకుంటున్న భూమిని వేరొకరి పేరుపై ఆన్‌లైన్‌లో నమోదు చేశారని, తమకు న్యాయం చేయాలంటూ బాధిత కుటుంబం తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ సభ్యులు వారికి మద్దతు తెలిపారుసీ సందర్భంగా సంస్థ జిల్లా నాయకులు డివి మునిరత్నం, పార్థసారధి మాట్లాడుతూ మండలంలోని కమ్మనపల్లి గ్రామం సర్వే.నెం. 333/4లో 0.53సెంట్లు భూమిలో దళితుడైన తిరువలప్ప గతంలో ప్రభుత్వ పట్టా పొందారన్నారు. అక్కడే ఇళ్లు నిర్మించుకొని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవారన్నారు. ఆయన మరణించిన తరువాత ఆయన కుమారులు అక్కడే సాగుచేసుకుంటూ జీవనం సాగించేవారన్నారు. అయితే వారి భూమిని రెవెన్యూ అధికారుల అండదండలతో అగ్రకులస్తులు అక్రమంగా ఆన్‌లైన్‌లో పేరు మార్చుకొన్నట్లు ఆరోపించారు. కాగా ఆర్‌డీవో కోర్టులో అపీల్‌కి వెళితే తిరువలప్ప కుమారుడు రామయ్యకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. వారి కుటుంబీకులు సరస్వతి, అన్నపూర్ణ, సాంబశివ, వినోద్ కుమార్ మాట్లాడుతూ తీర్పు వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా రెవిన్యూ అధికారులు ఆ విషయాన్ని బాధితులకు చెప్పకుండా మోసం చేశారని మండిపడ్డారు. తక్షణమే న్యాయం చేయాలని తహశీల్దార్‌కు వినతి పత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన ఆయన రికార్డులను పరిశీలించిన ఉన్నతాధికారులకు నివేదించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

పోతపాలు వద్దు.. తల్లిపాలే ముద్దు



ర్యాలీ నిర్వహిస్తున్న సీడీపీవో పద్మసునంద, డాక్టర్ శ్రీలత

ప్రజాశక్తి-కార్వేటినగరం: చిన్న పిల్లలకు పోతాల కన్నా తల్లిపాలే మిన్న అని ఐసీడీఎస్ సీడీపీవో పద్మసునంద అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శివాలయం అంగన్వాడీ కేంద్రంలో పోషణ వేడుక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సీడీపీవో మాట్లాడుతూ బాలింతలకు అనీమియా, పోషకాల లోపాలు లేకుండా ఉండేందుకు పోషకాలతో కూడిన ఆకు కూరలు తీసుకోవాలని తెలిపారు. శిశు జన్మించిన వెంటనే బిడ్డకు తల్లిపాలే పట్టాలని, తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందన్నారు. బాలింతలకు 6నెలల నుంచి 3సంవత్సరాల వరకు ప్రభుత్వం అందించే బాలామృతాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని, అలాగే గర్భవతులకు కూడా అంగన్వాడీ నుంచి అందించే పోషకాహారాలను తీసుకొని రక్తహీనత నుంచి బయట పడాలని పేర్కొన్నారు. అనంతరం బాలింతలకు, గర్భవతులకు పోషకాహారాలను అందించారు. అదే విధంగా రాస్ కృషి విజా కేంద్రంలోని గృహ విజ్ఞాన శాస్త్రవేత డాక్టర్ వీఎం శ్రీలత ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు ఇందిరా, శామిని, అంగన్వాడీ కార్యకర్త స్వరణలత, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

భవానీ మారమ్మ గుడిలో చోరీ



ప్రజాశక్తి-రామకుప్పం: మండల పరిధిలోని గుట్టారు తండాలో ఉన్న భవాని మారమ్మ ఆలయంలో చోరీ జరిగింది. స్థానికుల తెలిపిన కథనం మేరకు.. గుర్తు తెలియని దుండగులు ఆలయంలో ఇనుప గేట్లను ధ్వంసం చేసి లోనికి ప్రవేశించి అమ్మవారి తాళిబొట్టు, ముక్కుపుడక సుమారు 10గ్రాముల బంగారు ఆభరణాలు తీసుకెళ్లారన్నారు. వాటి విలువ రూ.70వేల విలువ చేస్తుందని స్థానికులు తెలిపారు. అదేవిధంగా ఆలయంలో ఉన్న బీరువా హుండీలో ఉన్న నగదు సుమారు రూ.30వేల పైగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సంఘటనపై రామకుప్పం పోలీసులకు ఫిర్యాదు చేసి నట్లు వారు తెలిపారు.

'సహకార బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి'


అవగాహన కల్పిస్తున్న బ్యాంకు మేనేజర్ వహిద

ప్రజాశక్తి-కార్వేటినగరం: సహకార బ్యాంకు రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీ బ్యాంకు మేనేజర్ వహీద అన్నారు. సోమవారం డీసీసీ బ్యాంకు ద్వారా అందించే రుణాలపై రైతులకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేనెజర్ మాట్లాడుతూ అతి తక్కువ వడ్డీతో రుణసౌకర్యం కల్పించేది డీసీసీ బ్యాంకు మాత్రమేనన్నారు. మున్సిపాలిటీ, మేజర్ పంచాయతీలలో హౌసింగ్ నిర్మాణానికి రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ట్రేడర్స్లు రుణాలు, మహిళలకు ఎస్ఎహెచ్ రుణాలు, అర్హత మేరకు రూ.2లక్షల నుంచి రూ.20లక్షల వరకు రుణాలు అత్యంత తక్కువ వడ్డీలకే అందిస్తామన్నారు. అలాగే బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీతో రుణసౌకర్యం ఉంటుందని, వ్యవసాయేతర రుణాలకు 1ఈ 50శాతం వడ్డీతో రూ.40లక్షల వరకు పొందవచ్చన్నారు. 18 సంవత్సరాల నుంచి 50సంవత్సరాల లోపు ఉన్న వారు సంవత్సరానికి రూ.436 చెల్లిస్తే ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యువజన ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా డీసీసీ బ్యాంకులో ఉందని చెప్పారు. ఉతర వివరాలకు బ్యాంకును సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సూపర్వైజర్ డిల్లీబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

జనసేనలో చేరిక


జనసేనలో చేరుతున్న పలువురు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని సంక్రాంతి పల్లి గ్రామంలో వైసీపీకి చెందిన పది కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. సంక్రాంతి పల్లి గ్రామానికి చెందిన నాగరాజా కుటుంబ సభ్యులు జన సేన తీర్థం పుచ్చుకున్నారు. వారికి మండల అధ్యక్షులు చంద్రయ్య కండువా కప్పి స్వాగతం పలికారు.

వైభవంగా కృష్ణాష్టమి ముగింపు వేడుకలు



ప్రజాశక్తి-వి కోట: మండల పరిధిలోని రామాపురం గ్రామంలో సోమవారం కృష్ణాష్టమి ముగింపు వేడుకలు వైభవంగా నిర్వహించారు. గ్రామంలో గత వారం రోజులుగా కృష్ణాష్టమి సంబరాలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. చివరి రోజు శ్రీకృష్ణుని పల్లకిపై గ్రామంలో ఊరేగించారు. జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీపీ యువరాజ్‌తో పాటు పుర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమ నిర్వాహకులు పుర ప్రముఖులను సాధనంగా ఆహ్వానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో విజయలక్ష్మి గ్రూప్స్ అధినేత దామోదర్ రెడ్డి, శ్రీ విద్యానికేతన్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ పురుషోత్తమ నాయుడు, సుధాకర్ రెడ్డి, తుకారాం పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన పాలేటమ్మ జాతర


మండలాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ప్రజాశక్తి-సోమల: మండలంలోని నెల్లిమంద పంచాయతీలో ఆది, సోమవారాలలో నిర్వహించిన పాలేటి అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం సాయంత్రం అమ్మవారి ఆలయం చుట్టూ రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన 28చాందిని బండ్లు ప్రదక్షిణం చేశాయి. ఇందులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటాలతో రూపొందించిన చాందిని బండి భక్తులను ఆకర్షించింది. అనంతరం సోమవారం సోమల, సదుం, కలికిరి, పీలేరు, వాల్మీకిపురం

అంటు వ్యాధులపై అవగాహన


కరపత్రాలు పంపిణీ చేస్తున్న వైద్యులు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని పెద్ద ఉప్పరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిని సోనియా, వైద్య బృందం ఆధ్వర్యంలో చిన్నకంపల్లి గ్రామంలో ప్రజలకు టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగీ, మలేరియా, బోదకాలు తదితర వ్యాధులు వ్యాపించకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి, వ్యాధులు వ్యాపించిన తర్వాత ఎలాంటి వైద్యం పొందాలి అన్న విషయాలపై అవగాహన కల్పించారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ జయలక్ష్మి, సూపర్వైజర్ చంద్రమ్మ, ఏఎన్‌ఎంలు ఆశలు పాల్గొన్నారు.

'మాదక ద్రవ్యాలకు విద్యార్థులు బానిసలు కావద్దు..'

ప్రజాశక్తి - క్యాంపస్ : విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటికి బానిస అయి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఏపీ స్టేట్ ఉమెన్స్ కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి పిలుపు నిచ్చారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, మహిళా అధ్యయన కేంద్రం, స్టూడెంట్ అఫైర్స్ సంయుక్త ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ సమన్వయంతో సోమవారం వర్సిటీ ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ అక్రమార్జన ప్రధాన ధ్యేయంగా, వివిధ మార్గాల ద్వారా మాదకద్రవ్యాల రవాణా జరుగుతూ, వయోభేదం లేకుండా ముఖ్యంగా విద్యార్థులను ఈ వ్యసనానికి బానిసలుగా చేస్తూ వారి బంగారు జీవితాలను నిర్వీర్యం చేస్తూ ఉండడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం మహిళా రక్షణకై అనేక చట్టాలను తీసుకువస్తూ, శిక్షలను కఠినతరం చేస్తున్నా విచక్షణారహితంగా మహిళలపై, పిల్లలపై దారుణమైన నేరాలు, ఘోరాలకు పాల్పడుతూ ఉండడానికి డ్రగ్స్ మహమ్మారి ప్రధాన కారణం అన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్య ధోరణిని వీడనాడాలని, మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టడానికి బాధ్యతాయుతమైన పాత్రను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. గౌరవ అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ విసి ఆచార్య వెన్నెం ఉమ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం, దానివల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన అవసరమన్నారు. విశ్వవిద్యాలయంలో డ్రగ్స్ రహిత వాతావరణాన్ని నెలకొల్పడానికి తమ సహకారం ఎల్లవేళలా అందిస్తామని తెలిపారు. గౌరవ అతిథి అడిషనల్ ఎస్పిరాజేంద్ర మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం దేశం పై ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తుందని, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలంటే అన్ని స్థాయిల్లో అవగాహన అవసరమని అన్నారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ జానకిరామ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు వారికి ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకుంటూ, చెడు వ్యసనాలకు బానిసలవుతూ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారని, విద్యార్థులు స్నేహితుల ప్రలోభాలకు, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలన్నారు. నైతిక విలువలు, సరైన జీవనశైలిని అలవర్చుకొని విద్య పరమావధిగా పురోగతి వైపు చైతన్యవంతం కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రజని, స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ సి.వాణి, మహిళా అధ్యయన కేంద్ర సిబ్బంది, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ కాత్యాయని, విమెన్ సేఫ్టీ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ సీతా కుమారి, స్కూల్ ఆఫ్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ సుజాతమ్మ, విశ్వ విద్యాలయ వివిధ విభాగాల అధ్యాపకులు,, విద్యార్థినులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

- ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలైన సంఘటన మండలంలోని బలిజపల్లి సమీపంలో చోటు చేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ పురుషోత్తం ఇచ్చిన సమాచారం మేరకు కొదల మడుగు గ్రామానికి చెందిన మహేష్ (36), టేకు ముందు గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం (37) ఇరువురు భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్నారు. బంగారుపాలెంలో పనులు ముగించుకుని స్వగ్రామానికి తిరిగి వెళుతుండగా బలిజపల్లి సమీపంలో తమిళనాడు దాబా వద్ద ద్విచక్ర వాహనంలో ఉంటుండగా చిత్తూరు నుంచి పలమనేరు వెళ్తున్న కారు ఢీకొంది. ఈ సంఘటనలో ఇరువురికి గాయాలు కాగా వారికి బంగారుపాళ్యంలో ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం చిత్తూరుకు తరలించినట్టు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వివరించారు.

వి కోటలో ఉద్రిక్తత

- ఘర్షణకు దారి తీసిన వీధి గొడవలు



ప్రజాశక్తి-వి కోట: వి కోటలో ఇరువర్గాలు మధ్యన వివాదం తలెత్తింది. ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డారు. ఘనటలో పలువురు గాయపడ్డారు. ఈ వ్యవహారమంతా సోమవారం సాయంత్రం పట్టణ నడిబొడ్డులో జరిగింది. స్థానికుల కథనం మేరకు వివరాలు.. ఒక వీధిలో క్రికెట్ ఆడిన యువకులు బాలు ఓ మహిళకి తగలడంతో ఆ మహిళ గాయపడింది. బాధిత మహిళ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తమపైనే కేసులు పెడతావా అంటూ ముస్లిం మహిళలు కొందరు బాధిత కుటుంబంపై దాడికి ప్రయత్నించింది. చిన్న గొడవ కాస్త రెండు వర్గాల ఘర్షణకు దారి తీసింది. ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడడంతో ఇరు వర్గాలకీ తీవ్ర గాయాలయ్యాయి. మాజీ బిజెపి చిత్తూరు జిల్లా అధ్యక్షులు రామచంద్రుడుతో పాటు పలువురు స్థానికులు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఓవర్గం వారు స్థానిక అంబేద్కర్ కూడలిలో భారీ ఎత్తున చేరుకుని ఆందోళనకు దిగారు. పెద్ద ఎత్తున పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన చేస్తున్న వారితో చర్చిస్తున్నారు. జాతీయ రహదారిపై భారీ ఎత్తున ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. స్థానిక తహసీల్దార్ పార్వతమ్మ క్షతగాత్రులను పరామర్శించారు. పట్టణంలో ఏం జరుగుతుందో అన్న ఆందోళన ప్రజల్లో నెలకొంది.

సొంతగూటికి మున్సిపల్ చైర్మన్



ప్రజాశక్తి-పుంగనూరు: పుంగనూరు మున్సిపల్ చైర్మన్ హలీం బాషా, జిల్లా మాజీ వర్క్ బోర్డ్ చైర్మన్ అమ్ము తిరిగి వైసీపీలో ఎంపి మిథున్‌రెడ్డి సమక్షంలో సోమవారం చేరారు. ఇటీవల టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చల్లా రామచంద్రారెడ్డి సమక్షంలో వారి ఇంటి వద్దకు వెళ్లి పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు టీడీపీ వారి నుంచి ఎలాంటి పలకరింపులు లేకపోవడంతో తిరిగి వైసీపీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు తిరుపతిలోని ఎంపి నివాసంలో వారు మీడియాతో మాట్లాడుతూ ఇకపై తాము వైసీపీలో ఉంటామని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడించారు.

పేదల భూ సమస్యలు పరిష్కరించండి



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రభుత్వం నిర్వహించనున్న రెవెన్యూ సదస్సుల్లో పేదల భూ సమస్యలను చర్చించి పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఓబుల్ రాజు కోరారు. సోమవారం జాయింట్ కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా భూ సమస్యలు అధికంగా ఉన్నాయని ముఖ్యంగా పేదలు భూ సమస్యలతో అల్లాడిపోతున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు భూ సమస్యలపైనే ఫిర్యాదుల అధికంగా వస్తున్న నేపథ్యంలో రెవెన్యూ సదస్సుల్లో ఆ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

సంఘమిత్రలకు పెండింగ్ జీతాలు చెల్లించాలి: సిఐటియు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వివోఎల్, సంఘమిత్రలకు ఆరు నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి పేర్కొన్నారు. వడమాలపేట మండలం ప్రైవేట్ కళ్యాణ మండపంలో వివోఎల్, సంఘమిత్రల సమస్యలపై సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సంఘ మిత్రలు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ సంఘమిత్రలకు పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల జీతాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాల పరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని, వివోఎల్‌కు, హెచ్‌ఆర్ పాలసీ ఇవ్వాలని, రాజకీయ వేధింపులను మానుకోవాలని కోరారు. అనంతరం అనారోగ్యంతో చనిపోయిన సంఘమిత్ర హేమలత కుటుంబానికి బీమా ద్వారా 50 వేల రూపాయలు చెక్కు పంపిణీ చేశారు. ప్రభుత్వానికి 200 రూపాయలు చెల్లించి ఈ బీమా పథకాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ఈనెల 5వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్‌ల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు సిపిఆర్‌పై అవగాహన

ప్రజాశక్తి - క్యాంపస్ : విద్యాసంస్థల్లో విద్యార్థులకు, సిబ్బందికి ప్రాథమిక జీవిత మద్దతు, సాంకేతికతలను అందించేందుకు ఎన్ఎస్‌యు, వర్సిటీ హెల్త్ సెంటర్, మహిళా అధ్యయన విభాగం, శ్రీ పద్మావతి విశ్వవిద్యాలయం సహకారంతో సిపిఆర్ శిక్షణ'ను డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ విభాగం సెమినార్ హాలులో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయం విసి ప్రొఫెసర్ జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఒకరి ప్రాణాలను రక్షించడంలో సిపిఆర్ ప్రాముఖ్యతను వివరించారు. సిపిఆర్ ద్వారా వ్యక్తి ప్రాణాన్ని మనం రక్షించొచ్చని, అందువల్ల సిపిఆర్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్య వక్త ప్రొఫెసర్ వనజ, కార్డియాలజిస్ట్, తిరుపతి, గుండె ఆగిపోవడం, వాయుమార్గాలు అడ్డుకోవడం వంటి క్లిష్టమైన అత్యవసర పరిస్థితుల ప్రాముఖ్యతను వివరించారు. మరో వక్త డాక్టరు వరుణ్, కార్డియాలజిస్ట్ ప్రాక్టికల్‌గా సిపిఆర్ ప్రక్రియతో కూడిన ప్రక్రియను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్‌జె రమాశ్రీ, డాక్టరు పి నీరజ, ప్రొఫెసర్లు రజనీకాంత శుక్లా, ఎన్.లత, దక్షిణామూర్తి శర్మ, కె.కాదాంబిని, డాక్టరు బి బాలదత్తాత్రేయ, డాక్టరు పి శ్వేత, డాక్టరు ఎ చారుకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

'జనసేనాని' పుట్టినరోజు వేడుక

- పలు చోట్ల సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరంలోని వృద్ధాశ్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని సోమవారం వృద్ధులకు అన్నదానం, స్వీట్లు, పండ్లను జనసేన ఇన్‌ఛార్జి పొన్న యుగంధర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. గాండ్లమిట్ట కూడలి వద్ద కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జనసైనికులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వి కోట: వీకోటలో జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కూటమి నేతలు, అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల జనసేన నాయకులు పొట్టు భాస్కర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు పండ్లు పంచిపెట్టారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటారు. పేదలకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు రామచంద్ర నాయుడు, రంగనాథ్, హరి, ధనుంజయ గౌడ్, బాబు, కుప్పస్వామి, ప్రసాద్, దేవ, షణ్మగ పాల్గొన్నారు.

సదుం: బస్టాండ్ కూడలిలో జనసేన పార్టీ యూత్ నాగతేజ, ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో నాయకులు చిన్న రాయులు, రెడ్డి ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, హరిబాబు, అమర్నాథ్ గౌడ్, తిరుమలేష్, అనిల్ కుమార్, సాయి సుమంత్, పవన్ కుమార్ రెడ్డి, రాఘవ, రెహమాన్ పాల్గొన్నారు.

ఐరాల: ఐరాలలో సోమవారం జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా పాతపాళ్యం సర్పంచ్, జనసేన నాయకులు లోకేష్ రాయల్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు మోతుకూరి సోమశేఖర్ నాయుడుతో కలిసి అంబేద్కర్ విగ్రహం వరకు 300మందితో బైక్ ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. 400 మందికి పైగా అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు సోమశేఖర్ నాయుడు, పృధ్వి రాయల్, వినయ్ రాయల్, నవీన్ రాయల్, ప్రసాద్, జలీల్, ఫాజల్, మోహన్ రాయల్, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: జనసేన పార్టీ మండల అధ్యక్షులు సురేష్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. అనంతరం డొక్కా సీతమ్మ పేరు మీదుగా అన్నదాన చేపట్టారు. నాయకులు పొన్న యుగంధర్, స్వామి దాస్, దేవాసుందరం, వెంకటేష్, మురళి, మహేష్, సతీష్, జగదీష్, బాలు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

పూతలపట్టు: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. భారీ ఎత్తున జాతీయ రహదారిపై బాణాసంచాలు పేల్చి మంగళ వాయిద్యాలతో పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని ఊరేగించారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

గంగవరం: గంగవరం జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం భారీ కటౌట్లతో జనసైనికులు బైక్ ర్యాలీ నిర్వహించి కేక్ కట్ చేసి అన్నదానం చేపట్టారు. నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

కుప్పం రూరల్: మండలంలోని గ్రామాలలో డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో కేక్ కట్ చేసి పంచి పెట్టుకొని సంబరాలు జరుపుకున్నారు. అలాగే పట్టణంలోని శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రామకుప్పం: రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆటో స్టాండ్ సర్కిల్ వద్ద కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యానాది కాలనీలో పేద పిల్లలకు బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నరేష్, హరీష్, ఆనంద రెడ్డి, విశ్వనాథ్, వెంకటరమణ, బాలు, సుబ్రి, రాజసింహ, వెంకటేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు: రక్తదానం ప్రాణదానంతో సమానమని నేడు యువత రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా ముందుకు రావాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు రాయల్ బాబు రాజేంద్ర ప్రసాద్ అన్నారు. స్థానిక బిఎంఎస్ క్లబ్ ఆవరణంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ మునీంద్ర స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో సభ్యులు మధుబాల, నాగే నాయక్, అక్బర్ అలి, జయేష్, సి.వి రెడ్డి, మాధవ రెడ్డి, చిన్నా రాయల్, పగడాల రమణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


చిత్తూరులో


పుంగనూరులో


కుప్పంలో

చిత్తూరు అర్బన్: డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం నగరంలో ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనగర్ కాలనీలోని నిర్వహించిన కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు జేఎంసి శివకుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పాల్గొని జనసేన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భారీగా కేక్ కట్ చేసి జనసేన, టిడిపి శ్రేణులతో పాటు పవన్ కళ్యాణ్ అభిమానులకు పంచిపెట్టారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహించడంతో పాటు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, నాయకులు పుష్ప, ఆరని కవిత, వెంకటేష్, యశ్వంత్, సంతోష్, రఘు, కార్పొరేటర్ పూర్ణచంద్రరావు, కాజూరు బాలాజీ పాల్గొన్నారు.

సోమల: జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మండలంలోని కూటమి నాయకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భారీ కేకులు కట్ చేసి బైక్ ర్యాలీ చేపట్టారు. పెద్ద ఉప్పరపల్లిలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం కూటమి నేతలు భారీ కేక్కు కట్ చేసి కార్యకర్తలకు పేదలకు పంచిపెట్టారు.

ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ 15వ వర్ధంతి వేడుకలను వెదురుకుప్పంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహానికి చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జయచంద్ర, దాసు రెడ్డి, ముని కృష్ణారెడ్డి, జ్యోతినాథ్, సర్పంచ్ లలితా భాస్కర్, నాగభూషణమ్మ, చంద్రబాబు, వెంకటేష్ పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు: దివంగత నేత, మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో, తూ గుండ్రంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు నాయకులతో ప్రభుత్వాసుపత్రిలో రోగులకు విజన్ ఫ్యాషన్స్ ఎండి సురేష్ రెడ్డి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి, అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మునిరాజారెడ్డి, సుబ్రమణ్యం, వైస్ ఎంపీపీ హరిబాబు, ఎంపీటీసీ వాణిశ్రీ కేశవులు, నాయకులు ఏకాంబరం, వెంకటేష్ రెడ్డి, మోహన్ రెడ్డి, గోవింద్ రెడ్డి, పుష్ప రాజ్, కేశవరెడ్డి, అబ్బాస్, ఉమాపతి, ఏసు పాల్గొన్నారు.

శాంతిపురం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం మండలంలో పలువురు నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వసుంధర కొదండ రెడ్డి, శ్రీనివాసులు, దండపాణి, చక్రపాణి రెడ్డి, సర్పంచ్లు, నాయకులు పాల్గొన్నారు.

సదుం: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సదుం బస్టాండ్ కూడలిలో మండల పార్టీ అధ్యక్షులు రెడ్డెప్ప రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉషారాణి, ధనుంజయ రెడ్డి, ఇర్ఫాన్, శ్రీనివాసులు రెడ్డి బాబూ రెడ్డి, శివా రెడ్డి, వెంకటరమణారెడ్డి, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి పురస్కరించుకొని మండల కేంద్రంలో వైయస్సార్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో వైఎస్సార్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూతలపట్టు: మండల కేంద్రంలో సోమవారం దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలను వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. నాయకులు బాబు రెడ్డి, జెడ్పిటిసి దేవిక, రాజారత్నం రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు వైయస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేపట్టారు.

ఎస్ఆర్ పురం: ఎస్ఆర్ పురం, 49 కొత్తపల్లి మిట్టలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి15వ వర్ధంతి సందర్భంగా కొత్తపల్లి యువత అధ్యక్షులు స్కైలా ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రమణ ప్రసాద్ రెడ్డి, జనార్ధన్, కుప్పయ్య, విజయబాబు, కోటిరెడ్డిబాబు, గోవిందరెడ్డి, ఏసు రత్నం, సుధాకర్, నీలమ్మ యుగంధర్, సాము తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో జెడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా, వైసీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. వైఎస్సార్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి సోమశేఖర్, సర్పంచులు మాలతి, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచులు శరత్ రెడ్డి, కృష్ణమూర్తి, అన్నామల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వి కోట: దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలో వైయస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజ్, జెడ్పీ సలహా సభ్యులు గౌస్, వైస్ ఎంపీపీలు తమీమ్ ఖాన్, లక్ష్మణ్ రెడ్డి, నేతలు గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: వైఎస్సార్ 15వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం మండల కార్యాలయ ఆవరణంలో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహానికి మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి లతబాలాజి, వైస్ ఎంపీపీ మణెమ్మ, నాయకులు పట్నంప్రభాకరెడ్డి, లోకనాధరెడ్డి, వెంకటేష్, అమీద్, శేషాద్రి, ధనశేఖర్యాదవు, రఫీ, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.


కుప్పంలో


వి కోటలో

కుప్పం రూరల్: డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు కుప్పం పరిధిలోని గ్రామాలలో స్థానిక వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. అలాగే కుప్పం పట్టణంలోని వైయస్సార్ విగ్రహం వద్ద పురపాలక సంఘం అధ్యక్షులు డాక్టర్ సుధీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రామకుప్పం: దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వర్ధంతిని వైసీపీ పార్టీ నేతలు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సోమవారం వైయస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. నాయకులు బాబురెడ్డి, చంద్రారెడ్డి, నితిన్, తన్వీద్, ఏజాస్, కేశవరెడ్డి, మంజునాథ్ రెడ్డి, రామ లింగారెడ్డి, యశ్వంత్ రెడ్డి, సుధాకర్, నటరాజ్ పాల్గొన్నారు.

సోమల: దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను సోమల బస్టాండ్ కూడలిలోని వైయస్సార్ విగ్రహం వద్ద వైసీపీ నాయకులు కార్యకర్తలు నిర్వహించారు. ఎంపీపీ ఈశ్వరయ్య, వైస్ ఎంపీపీ ప్రభాకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ అమాస మోహన్, నాగేశ్వరరావు, వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు.

పుంగనూరు: వైయస్ రాజశేఖర్ రెడ్డి చెరగని ముద్ర ప్రజల్లో అతను చేసిన సేవలు చిర స్థాయిగా నిలిచిపోయాయని చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప అన్నారు. స్థానిక ప్రైవేటు బస్టాండ్‌లో సోమవారం వైయస్సార్ వర్ధంతి వేడుకలను ఆయన విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ విగ్రహానికి గజ మాలలువేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాషా, కౌన్సిలర్లు, వైసీపీ జిల్లా నేత ఫక్రుద్దీన్ షరీఫ్, నాయకులు పాల్గొన్నారు.